



బంద్!

రేపు బంద్!

రేపు...అంటే...రేపే...అవును. బంద్ రేపు.

అందరి ఆలోచనలనూ ఆక్రమించు కొంది విషయం. కొందరు భయంతో బిక్క చచ్చిపోయారు. ఏం కాని పని జరుగుతుందో? ఏ చావు కబురు విన వలసి వస్తుందో? ఇవే వారి ఆలోచనలు.

మరి కొందరిలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. తమ అదృష్టం ఎలా ఉందో? అదృష్టం బావుండి పెద్ద గొడవ జరిగితే నాలుగు సోమాక్లు తెచ్చుకోవచ్చు. ఇంట్లో బియ్యం నిండుకున్నాయి. చెట్టి గారి కొట్లో బస్తాల నిండా బోలెడంత బియ్యం. ఇవి వాళ్ల ఆలోచనలు. బంద్ రోజు ఓ అరబస్తాడు బియ్యం తీసుకుని రాలేక పోతామా? ఇదీ వీళ్ల ధైర్యం.

మరో సెలవు. మరో ఆట విడుపు రోజు. హాయిగా నలుగురూ కలిసి పేకాట ఆడుకోవచ్చు. ఇది యన్. జీ. వో. ఆలోచన.

మొత్తానికి అందర్నీ కదిలించింది విషయం...బంద్!

కోడిగుడ్డు దీపం వెలగలేక వెలుగుతోంది. తాటాకుల సందుల్లోంచి గుడ్డి వెన్నెల గుడిసెలో పడ్తోంది. అది గుడిసె కాదు. మట్టితో కట్టిన గోడలమీద తాటాకుల కప్పు. గాలి వాన వస్తే, మాత్రం బయట నీరంతా లోపల్నే ఉంటుంది.

గుడిసెలో మూలగా కుక్కి మంచం. దానిమీద యాభై అయిదేళ్ల బక్క పలుచని శరీరం. ఆ శరీరం తాలుకు వ్యక్తి రాఘవులు సిగరెట్ ఫ్యాక్టరీలో పని చేస్తుండేవాడు ఇదివరకు. ఈ మధ్యనే రిటైరయ్యాడు. ఆ సిగరెట్ కంపెనీ అతనికి పెన్షన్‌తోపాటు టి. బి. ని కూడా ప్రసాదించింది. ఎడతెరిపి లేకుండా వస్తోన్న దగ్గు తెరలను ఆపుకుందామని ప్రయత్నిస్తున్న రాఘవులు ఆయాసపడుతున్నాడు. ఆ కుదుపులకి మంచం కిర్రుమని చప్పుడు చేస్తోంది.

ఆరుబయట పడుకున్నాడు నరహరి. రాఘవులు సంతానం. మొదటి వాడూ ఆఖరి వాడూను. పుట్టగానే ఇల్లాల్ని కోల్పోయాడు. పిల్లవాడిని కనిపెట్టుకునేందుకని నెల తిరక్కుండా మళ్ళీ పెళ్లి చేసుకున్నాడు రాఘవులు.

నరహరి నైట్ షిఫ్ట్ ముగించుకుని వచ్చేసరికి ఇంట్లో భార్య కనిపించలేదు. కుర్రాడు మాత్రం గుర్రు తిప్పుకోకుండా నిద్రపోతున్నాడు. 'పిల్లాడిని వదిలి ఎక్కడికి వెళ్ళినట్లు?' రాఘవుల కర్ణం కాలేదు. గుడిసెలన్నీ వెదికాడు. అంతే మళ్ళీ ఈ నాటివరకూ కనిపించలేదు రాఘవులకి పిల్లనిస్తామని కొందరు ముందుకు వచ్చినా, రాఘవులు అందుకు ఒప్పుకోలేదు

నరహరి ఆలోచనల్లో రేపు మెదులుతోంది. రేపు ఏం చేయాలనుకున్నాడో ఒకటి చేయాలి నరహరి అనే వ్యక్తి ఫలానా ఘనకార్యం చేశాడని తన పేరు బయటకు రావాలి. తన గౌరవం ఇనుమడిస్తుందప్పుడు. నరహరి ఆలోచనలిలా ఉన్నాయి.

'నరహరీ...' రాఘవులు ఆయాసంగా పిల్చాడు.

'...'నరహరికా పిలుపు వినిపించలేదు.

'నరహరీ!!...' శక్తినంతా కూడదీసుకుని గట్టిగా పిల్చాడు రాఘవులు ఈసారి.

నరహరి ఉలిక్కిపడ్డాడు 'ఏందయ్యా...' లోపలికెళ్ళాడు.

రాఘవులుకి గొంతు ఎండుకు పోతోంది. మంచి నీళ్ళు కావాలతనికి. కాని నోటితో చెప్పలేక పోతున్నాడు. దగ్గు అడ్డం వస్తోంది మంచినీళ్ళు కావాలన్నట్లు సూచిస్తూ చేతులతో సైగలు చేశాడు.

'నీళ్ళు కావాలా...?'

అవునన్నట్టుగా తల ఊపాడు రాఘవులు

'సరేనుండు...' మంచినీళ్ళ కుండ దగ్గరికెళ్ళాడు. ఖాళీగా ఉంది. 'నీళ్ళు కూడా లేవు' విసుక్కున్నాడు.

బయటకు వచ్చాడు.

కాసేపు ఆలోచించి పక్కనే ఉన్న గుడిసె తేపి పడివాడు.

'రంగమ్మత్తా...' కీచుగొంతుకతో మెల్లిగా పిల్చాడు.

'ఎవరదీ...'

'నేను నరహరిని' జవాబు చెప్పాడు.

'నువ్వా నరహరీ...' వో నడివయసావిడ బయటకువచ్చింది.

'అయ్యకి...' నరహరి మాటల్ని మధ్యలోఆపి ఆదుర్దాగా అడిగిందిరంగమ్మ. 'ఏమయింది ?'

'దగ్గు ఎక్కువయింది...నీళ్ళు గావాలి'

'ఇస్తా...జరవుండు' లోపలి కెళ్ళింది.

నరహరికి సుబ్బులు గుర్తుకు వచ్చింది. సుబ్బులు రంగమ్మ కూతురు. పదహారణాల యవ్వనంలో ఉంది. అది పుట్టగానే నరహరి పెళ్ళాం పుట్టిందన్నారు. అప్పుడు అవుననుకొన్న నరహరి ఇప్పుడూ అదే అనుకుంటున్నాడు. సుబ్బులేం చేస్తుందో? లోపలికెళ్ళి చూస్తే...? ఛ...బాగుండదు. ...అత్త చూస్తే ... పోనీ అత్త నడుగుదామా ?...వద్దు...వద్దు...

'ఇదిగో' చెంబులో మంచి నీళ్ళతో వచ్చింది రంగమ్మ.

అందుకున్నాడు నరహరి. నీళ్ళచల్లగా ఉండి వేళ్ళు కొంకర్లు పోతున్నాయి. వెన్నెల చల్లగా ఉండికూడా వేడి పుట్టిస్తోంది. గుడ్డి వెన్నెల్లో అల్యూమినం చెంబు వెండిలా మెరుస్తోంది.

నరహరి కిరవై ఏళ్ళుంటాయి. కానీ


గెలవండి

వినోదా ట్రేడర్స్. (Regd). తణుకు (A.P)

Rs. 30,000

ఆల్ కరెక్టు Rs. 25,000

1.2. తప్పులకు Rs. 5,000

(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య పోటీ) సాహిత్య పోటీ నెం. 71/3

ముగింపు తేదీ 9-2-71. సొల్యూషన్ 15-2-71 [ఆంధ్రపత్రిక, జ్యోతి డైలీలలో]

ఎంట్రీ రుసుము రు. 1/- 5 ఎంట్రీలు రు. 4/- 12 ఎంట్రీలు రు. 9/-

ఆధారములు :

[1] సృష్టిలో సౌందర్యాలకు ప్రతిస్వరూపం— [దేవలోకం/స్వర్గలోకం]

[2] — బట్టి న్యాయం మారదుగదా [అంతస్తులను/బాంధవ్యాలను]

[3] యౌవ్వనంలోవున్న ప్రతివారికీ— ఆవేశిస్తుంది [తీయని బాధ/తెలియనిబాధ]

[4] —కొంతమందిలో వుంటుంది [త్యాగగుణం/దాతృత్వం]

[5] పరాశకు ప్రాయశ్చిత్తం — [దుఃఖము/మృత్యువు]

[6] జీవితంలో అందీఅందకుండా ఎగిరిపోయేదే — [ఆనందం/అదృష్టం]

[7] — గృహస్థ జీవితానికి చిహ్నం కాబోలు [పూలు/తాళి]

[8] అన్నిటికీ — ప్రధానం [డబ్బే/మనసే]

[9] — కలకాలం ఉంటుంది [కీర్తి/మాట]

[10] — వ్యక్తిని మరచిపోవాలంటే సాధ్యమవుతుందా? [ఉపకారంచేసిన/ప్రేమించిన]

[11] కొంతమంది—బుద్ధి సంకుచితమైనది [మగవారి/ఆడవారి]

[12] —అందరికీ లొంగివుండవలసిందేగా [డబ్బుగలవాడు/డబ్బులేనివాడు]

[13] భౌతికమైన — శాశ్వతం కాదు [దేహం/సౌందర్యం]

నిబంధనలు : 1. తెల్లకాగితముపై పదములు వ్రాసి M.O రశీదు లేదా క్రాసుచేయని I.P.O.గాని జతపర్చి పంపవలెను. 2. ఒకరు ఎన్ని ఎంట్రీలయినా పంపవచ్చును. అందరికంటె ఎక్కువ ఎంట్రీల పంపినవారికి రు. 750 — యివ్వబడును. 3. ఒకరికంటె ఎక్కువ విజేతలున్న బహుమతి మొత్తం సమానముగా పంచబడును. 4. మేనేజిమెంటు వారిదే తుది నిర్ణయం. వాదావేవీలు తణుకు కోర్టులో పరిష్కరించాలి 5 పదయుత వాడిన పదమే సరియైనది. 6. ఆక్షేపణలు ఉన్నచో ఫలితములు పడిన 10 రోజులలో రు 10/- లు పంపుతూ మాకు తెలియపర్చాలి. ఆక్షేపణలు నిజముకానిచో రు. 10 కోల్పోవుదురు. 7. ముగింపు తేదీనాడు కూడా ఎంట్రీల పంపవచ్చును. 8. విజేతల లిస్టు, తదుపరి ఎంట్రీ ఫారాలకు తమ అడ్రసు వ్రాసిన పోస్టుకవరు జతపర్చి పంపవలెను. 9. ఏరా ఎంట్రీలు, మనియార్డర్లు : వినోదా ట్రేడర్సు, (రిజిష్టర్డు), తణుకు, ప॥గో॥ జిల్లా.

[illegible]కంటే ఎక్కువ వయసుగాల వాడిగా కనిపిస్తాడు. కసరత్ చేసిన శరీరం. దండల్లో కండలు నిండుగా ఉన్నాయి. స్కూల్లో చదువుతున్నాడు. అన్నేళ్ల


# అల్బో-సాంగ్

అన్నివయస్సులవారికి దివ్యమైన టానిక్




అల్బో-సాంగ్ సేవించి మీ ఆరోగ్యమును వృద్ధిపరచుకోండి. యువకులకు, వృద్ధులకు. సర్వకాలములందును సవ్యమైన టానిక్.

**జె. అండ్ జె. డిషేన్**
హైదరాబాద్, ఇండియా.


# బంద్

వాచ్చినా, ఇంకా స్కూలేవా అంటే' అదంతే మరి! నరహరి స్కూల్కి భయపడ్డం మాట అటుంచి అతడివి చూపి వాళ్ళు బెదరకుండా ఉంటే చాలు.

అలాంటివాడు నరహరి. చదువుక్కోడానికి కాకపోయినా స్కూలుకెళ్ళాలంటే భలే సరదా అతనికి. అల్లరి చిల్లరిగా తిరగడాని కంతకంటె మంచి అవకాశం లభించదని అతని అభిప్రాయం. స్కూల్లో అతనొక పెద్దనాయకుడు. సమ్మె జరపాలన్నా, ఏ విషయాన్నయినా ప్రతిఘటించాలన్నా అతను ముందుకురికేవాడు.

అందుకనే —

రేపు బంద్ అనగానే అతనిలో హుషారు కనిపిస్తోంది. తను ఈసారి ఏదయినా గొప్పపని చేయాలి. క్రితంసారి బందులో పోలీసులు కాల్పులు జరుపుతుంటే పక్కదార్లంబడి ఇంటికి పరుగెత్తు కొచ్చేశాడు తను. కాల్పులకి ముందున్న హుషారుకు బదులు భయంపుట్టింది. అందుకు మరునటి రోజు మిత్రులందరూ తన్ని హేళన చేశారు. ఈసారి అల్లరి ఉధృతంగా చేయాలి ... అందరూ తనను మెచ్చుకోవాలి ...

ఇలా ఆలోచిస్తున్న నరహరికి నిద్ర ఎప్పుడు పట్టిందో తెలీలేదు.

* * *

తెల్లవారింది. కానీ ఎండలో వేడి లేదు. వెన్నెలలా చల్లగాఉంది. చలికాలపు పిల్లగాలులు చలి పుట్టిస్తున్నాయి.

నరహరిలో ఉత్సాహం ఉరకలేస్తోంది. అప్పటికే స్నానం ముగించుకొని తయారయాడతను. రాఘవులు పందుంపుల్లతో బోసినోట్లో ఉన్న పళ్ళను వెదుకుతున్నాడు.

'అయ్యా... నే పోతున్నా...' రాఘవులో చెప్పి జవాబుకోసం ఎదురు చూడకుండా రంగమ్మ గుడిసెవేపు వడిచేడు.

'రంగమ్మత్తా' విని విన్పించనట్టు పిల్చేడు. అవేళకి రంగమ్మత్త ఉండదనీ, కూలికి పోతుందని నరహరికి తెలుసు. గుడిసెలో సుబ్బులు చీపురు పట్టుకుని కసువు వూడుస్తోంది.

'అమ్మలేదు' కుడిచేత్తో చీపురు పట్టుకుని ఎడంచేత్తో మొహం తుడుచుకుంటూ జవాబు చెప్పింది సుబ్బులు.

నరహరి ధైర్యంగా అడుగుపెట్టాడు.

'పొద్దున్నే ఎక్కడికి ఎళ్తినావ్' సుబ్బులడిగింది.

'స్కూల్కి'

'అదేంటి? ఇయ్యాల బంద్ కదా...?'

'వెళ్ళాలి...'

'మరయితే పుస్తకాలెప్పి?'

'ఇయ్యాల వాటన సరంలేదులే' మెల్లిగా గొణిగాడు. సుబ్బులు తనపని చేసుకోసాగింది.

నరహరి కలవరపడ్డాడు. అతను కలవరపడింది సుబ్బులడిగన ప్రశ్నకి కాదు. ఆమె అందానికి. ఎదురుగా మిటాయి పెట్టి చేతులు కట్టివేసిన చిన్న పిల్లాడిలా ఉంది నరహరి పరిస్థితి.

అతనిలోని ఆవేశం వివేకాన్ని హత్య చేసింది.

'సుబ్బులూ...'

'ఏం...?' నిలబడింది సుబ్బులు.

ఆవేశంతో ఆమెను గుండెల కదుముకున్నాడు. సుబ్బుల బుగ్గల్ని నరహరి పెదవులు ముందు సుతారంగా ఆ తర్వాత బలంగా ముద్దుపెట్టుకున్నాయి. క్షణకాలం ఎదురుచూడని సంఘటనకి బిత్తరపోయి తర్వాత తేరుకుంది సుబ్బులు. నరహరి చెంపల్ని సుబ్బులి అరచేయి బలంగా తాకింది. ఆ దెబ్బకి నరహరిలోని మైకం దిగజారింది.

'సుబ్బులూ, నువ్ నా క్కాబోయే పెళ్ళానివి...' ఆవేశంగా అన్నాడు.

'ఛీ...నువ్వా నాకు మొగుడివి?' అన్న అర్థం వచ్చేచూపు చూసింది సుబ్బులు. నరహరి వెళ్ళిపోయేడు.

* * *

నరహరి స్కూలు చేరుకునేసరికి అందరూ అతనికోసం ఎదురుచూస్తున్నారు. అతను వెళ్ళగానే నినాదాలు మొదలయ్యాయి.

'జిందాబాద్...'

'...ముర్దాబాద్'

'జై...'

స్కూలు ముందున్నరోడ్డుమీద పోతున్న బస్సుల్ని ఆపివేశారు. స్కూలు బిల్డింగ్ బాగు చేయిస్తామని తెచ్చినరాళ్ళు దగ్గరే ఉన్నాయి. బస్సులమీద రాళ్ళవర్షం కురిసింది...

బస్సులో ప్రయాణం చేస్తున్నవారు భయపడి పోయారు. అసలే ప్రాణాలర చేత్తో పట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. టికెట్ డబ్బులు పోతే పోయాయి. రాయి తగిలి కాలో, కన్నో, చేయో పోకుండా ఉంటే చాలని పరుగెత్తుతున్నారు!

బస్సు ఖాళీ అయింది.

మరునిముషంలో ...

అగ్నికి ఆహుతయి పోయింది. మింటికెగిసే మంటల్ని విచిత్రంగా చూస్తూ [illegible] జనం.

'బంద్ కరో...' ఎవరో అరుస్తున్నారు గట్టిగా. మరుక్షణంలో మరికొన్ని గొంతుకలు అరిచాయి.

షాపుల షట్టర్లు దిగజారాయి.



మంటలని ఆర్పడానికి వచ్చిన ఫైర్ ఇంజన్ అడ్డంగా ఉన్నవాళ్ళను తప్పించుకొని ఎలా వెళ్ళాలో తెలీక తికమకపడిపోయి అగ్నిహోత్రుడు విజృంభించి బస్సును దగ్ధం చేస్తుంటే జాలిగా చూస్తోంది.

ఇద్దరాడపిల్లలు పుస్తకాలు పట్టుకొని అటువేపు వచ్చారు. వాళ్ళనుచూసిన నరహరి దగ్గిరగా వెళ్ళాడు. మరికొందరతన్ని అనుసరించారు.

'ఎక్కడికి?'

ఆ ఆడపిల్లలిద్దరూ భయపడిపోయారు. కళ్లలో నీళ్లు రావటం ఒకటే తరువాయి.

'స్కూలుకేనా?'

# బంద్

అవునన్నట్టుగా తలవూపారిద్దరూ.

'ఇవ్వాళ బంద్. ఈ సంగతి తెలీదా?'

జవాబు లేదు. నరహరికి పొద్దున్న మబ్బులు కొట్టినదెబ్బ గుర్తుకు వచ్చింది. ఆ క్షణం ఆడవాళ్లంటే ద్వేషం పుట్టింది. జేబులోంచి కత్తెర తీశాడు. వాళ్ల పుస్తకాలుతీసి దూరంగా విసిరేశాడు. పొడవయిన వాళ్ల జడల్నిచూసి వికృతంగా నవ్వాడు.

అతను చేయబోయేదని వాళ్ల కర్థమయింది. 'వద్దు...' బతిమాలుకొన్నారు. నరహరి తనపని ముగించిగాని వాళ్లను వదల్లేదు.

అటువైపుగా వస్తున్న రిక్షా అక్కడే ఆగిపోయింది. గోడనచూసి కాబోలు అందులోంచి ఇద్దరు దిగి ఎటో వెళ్లిపోయారు. నరహరి గుంపు రిక్షాని సమీపించింది.

'ఏయ్ రిక్షా'

'ఎక్కండి బాబూ.'

'ఇయ్యాల రిక్షా తొక్కకూడదని తెలీదా?'

'రిక్షా తొక్కకపోతే కడుపు ఎలా నిండుతుంది బాబూ.'

'ఎలా నిండుతుందా ... ?' హేళనగా నవ్వారెవరో. అతనే జేబులోంచి చాకు తీసి రిక్షాటైరుని కోసేశాడు. ప్రతిఘటించబోయిన రిక్షావాడి వీపుమీద నాలుగు దెబ్బలు పడ్డాయి.

విజయగర్వంతో గట్టిగా నవ్వాడు నరహరి.

కళ్లలో నీళ్లు నింపుకుని రిక్షా తోసుకుంటూ వెళ్లిపోయేడు వాడు.

పోలీసువాన్ హారన్ వినిపించింది. 'పోలీసు లొస్తున్నారు.' ఎవరో అన్నారు.

అందరూ కాళ్లకు బుద్ధిచెప్పారు. వాళ్లలో నరహరికూడా ఒకడు.

వ్యాన్లోనుంచి పోలీసులు బిలబిలమంటూ దిగారు. లాఠీలు లేచాయి. తుపాకులు శబ్దం చేశాయి.

వింత చూస్తున్న జనం లాఠీల వాత పడ్డారు.

* * *

సందుల్లోంచి పోలీసువాళ్ల బారినుంచి తప్పించుకొంటూ ఇంటికొచ్చిన నరహరికి గుడిసెముందు గుంపు కనిపించింది. మరింత వేగంగా ముందుకు పరుగెత్తాడు.

'అదుగో నరహరి...'

'ఏముంది ... ?' గుంపులోకి చొరబడుతూ అన్నాడు నరహరి.


ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి స్తంభించిపోయాడు. నోట మాట రాలేదు. గుండె దడదడా కొట్టుకోసాగింది.

'నువ్వెళ్ళిం తర్వాత మీ అయ్యకి దగ్గు మరీ ఎక్కువయిపోయింది. రకతం బాగా కక్కిండు. సుబ్బులొచ్చి చెప్తే కూలి పని ఒడిచి పరుగెత్తుకొచ్చినా ... ' రంగమ్మ చెప్పింది.

రాఘవులు బయట అచేతనంగా పడుకునున్నాడు. పక్కబట్టలన్నీ రక్తంలో


కళ్ళక్రింద నల్లని మచ్చలూ, ముడతలూ...
మీ అందానికి ఎంతటి లోపాన్ని కలిగిస్తాయి?

వాటిని పోగొట్టేందుకు ఒక్కసారి ప్రయత్నించరా?



ల్యూర్ ఐక్రీమ్ కళ్ళక్రింద నల్లని మచ్చలను,
ముడతలను, గతుకులను తొలగిస్తుంది.
మిమ్మ తక్కువ వయస్సు వారిలా కనబడేలా చేస్తుంది
ల్యూర్—చర్మములోకి చొచ్చుకొనిపోయి, చర్మమును



ఆక్సిజనేట్ చేసి చర్మాణువులకు తిరిగి శక్తి ఇచ్చి,
తిరిగి యౌవ్వన సౌందర్యమును సమకూర్చుతుంది
ప్రజలు మొదట మీ కళ్ళను చూస్తారు.
ల్యూర్ వాటిని చూచుటకు
ఆకర్షణీయంగా చేస్తుంది.




డిస్ట్రిబ్యూటర్లు, దక్షిణ భారతంలో:
టి. టి. కృష్ణమాచారి అండ్ కంపెని

తడిసి ఎరుపెక్కాయి. మెల్లిగా మూలుగుతున్నాడు.

నరహరి కళ్లలో నీళ్ళు తిరుగుతున్నాయి. అమ్మ పోయింతర్వాత తనని ప్రాణంలో ప్రాణంగా పెంచిన తండ్రిని అలాంటిస్థితిలో చూస్తోంటే అతనిగుండె తరుక్కుపోయింది.

'ఆస్పత్రికి తీసుకెళ్ళాలి లేకపోతే లాభం లేదు...' రంగమ్మతో ఎవరో అంటున్నారు.

'అవును ఆస్పత్రికి తీసుకెళ్ళాలి. రిక్షా కావాలి' రిక్షాకోసం పరుగెత్తాడు నరహరి. ఎక్కడా రిక్షా కనిపించలేదు. చివరికి వో చెట్టుకింద రిక్షాలో నిద్రపోతున్న రిక్షావాడు కనిపించాడు.

'బాబూ, రిక్షా'

వాడు లేచాడు. 'యాడికెళ్ళాలి'

'ఆస్పత్రికి'

'బజారుగుండా పోవాలి. రాను బాబూ'

'అవతలి పానం మీదకొస్తోంది. నీకెంత డబ్బు కావాలన్నా ఇస్తాను' నరహరి ప్రాధేయపడుతున్నాడు.

'రానుబాబూ బజార్లో రిచ్చోళ్లనిత్తన్ని పెట్రుల్లు కొత్తున్నారంట ... మరో రిచ్చా చూసుకో...'

నిరాశగా వెనుదిరిగాడు నరహరి. పొద్దున్న తనుచేసినపని గుర్తుకువచ్చింది. తనకు ఈ శాస్తి జరగాల్సిందే. ఇంటి ముఖం పట్టాడు.

నరహరి గుడిసె చేరుకునేసరికి రాఘవులు యిహం వదిలిపెట్టేడు. రంగమ్మత్త ఏడుస్తూ ఉంది.

అంతా ముగించుకుని వచ్చేసరికి సాంత్రమయింది. చీకటి మెల్లిగా పరుచుకొంటోంది. నరహరి గుడిసెముందు దిగాలుగా కూర్చున్నాడు. ఎదురుగా ఉన్న వీధిలాంతరు వెలగటంలేదు. పొద్దున ఎవరో రాయి విసిరి ఉంటారు. పగిలిపోయింది. కుక్కలు అరుస్తున్నాయి.

రేడియోలో వార్తలు వస్తున్నాయి. '...నేడు జరిగిన కాల్పులకు నిరసనగా మళ్ళీ రేపు బంద్...'

బంద్! నిలువెల్లా ఒణికిపోయాడు నరహరి. ●


దురదని తరవెండ!


FDSADL 1274TE

# అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

ఎక్సిమా • తామర • గజ్జి

వీటిని సురక్షితంగా, శీఘ్రంగా, చక్కగా పోగొడుతుంది.


ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి.




## ఋతుక్రమం ఆలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

'దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




ప్రతిచోటదొరకును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును.
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

FULL COURSE 28 TABLETS Rs. 11/-
HALF COURSE 14 TABLETS Rs. 6.50

Mfrs :- SEENU & Co., MADRAS-81

Available at all leading Chemists & Druggists.